


అల్లాహ్ 99 పేర్లు

అల్లాహ్ పవిత్ర నామాల సంక్షిప్త పరిచయం

అల్లాహ్ 99 పేర్లు

సేకరణ
సయ్యిద్ అబ్దుస్సలాం ఉమరీ

ప్రకాశకులు

ప్రబోధనం పబ్లికేషన్స్



అల్లాహ్ పవిత్ర నామాల సంక్షిప్త పరిచయం

అల్లాహ్ 99 పేర్లు

ఏ కష్టమేదురోచ్చినా కన్నీళ్ళు ఎదిరించినా
ఆనందం అనే ఉయ్యాలలో నను పెంచిన
నాన్నకు ప్రేమతో అంకితం నా ప్రతీ అక్షరం

అనంత కరుణామయుడు అపార దయానిధి అయిన అల్లాహ్ పేరుతో

అల్లాహ్ పవిత్ర నామాల సంక్షిప్త పరిచయం - అల్లాహ్ 99 పేర్లు

ముందు మాట

"అల్లాహ్ కు మంచి మంచి పేర్లు ఉన్నాయి. కాబట్టి మీరు ఆ పేర్లతో ఆయన్నే పిలవండి. ఆయన పేర్ల విషయంలో వక్రంగా వాదించే వారిని వదలి పెట్టండి. వారు చేస్తూ ఉండినదానికి వారు తప్పకుండా శిక్షించబడతారు." ఖుర్ఆన్ సూరా అల్ ఆరాఫ్ 7:180

అనేక ధృవీకరించిన హదీసులలో అల్లాహ్ మంచి పేర్ల, సంఖ్యల ప్రాముఖ్యత తెలుస్తుంది. దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా సెలవిచ్చారు: "అల్లాహ్ కు తొంభై తొమ్మిది పేర్లు ఉన్నాయి, ఒక్కటి తక్కువ వంద. వాటి భావాలపై విశ్వసించి దాని ప్రకారం నడిచేవాడు స్వర్గంలో ప్రవేశిస్తాడు." సహీహ్ బుఖారీ 6410 (భాగం 8:419)

మరో ఉల్లేఖనంలో: "అల్లాహ్ కు తొంభై తొమ్మిది పేర్లు ఉన్నాయి, ఒక్కటి తక్కువ వంద. వీటిని కంఠస్థం చేసుకున్నవ్యక్తి స్వర్గంలో ప్రవేశిస్తాడు." సహీహ్ బుఖారీ 7392(భాగం 9:489)

అల్లాహ్ పేర్ల సంఖ్య(99) తెలిసింది, వాటి ప్రాముఖ్యత తెలిసింది, వాటిని కంఠస్థం చేసుకున్నచో స్వర్గంలో ప్రవేశించవచ్చు.

గమనిక: రూఢి అయిన అల్లాహ్ పవిత్ర నామాలు 225కి పై చిలుకు ఉన్నాయి. ఇక్కడ ఒక హదీసులో వచ్చిన విశిష్టత దృష్ట్యా కేవలం 99 నామాలు అంటే అల్లాహ్ అన్న నామంతో కలిపి 100 నామాలను మాత్రమే పొందు పర్చాము.

క్రమ సంఖ్య	అరబీలో పేరు	తెలుగులో పేరు	అర్థం	ఆధారాలు
1	الرَّحْمَنُ	అర్ రహ్మాన్	అనంత కరుణామయుడు	అపార కరుణామయుడు, పరమకృపాశీలుడు.[అల్ ఫాతిహా:2]
2	الرَّحِيمُ	అర్ రహీమ్	అపార కృపాశీలుడు	(ఇది) అపారకరుణామయుడు, పరమ కృపాశీలుడైన వాని తరఫు నుంచి అవతరింపజేయబడినది. [ఫుస్సిలత్:2]
3	المَلِكُ	అల్మలిక్	రాజాధిరాజ	ఆయనే అల్లాహ్. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు. ఆయనే రాజాధిరాజ, పరమపవిత్రుడు, లోపాలన్నింటికీ అతీతుడు, శాంతి (భద్రతల) ప్రదాత, పర్యవేక్షకుడు, సర్వశక్తుడు, బలపరాక్రమాలుగలవాడు, పెద్దరికంగలవాడు. ప్రజలు ఆయనకు కల్పించే భాగస్వామ్యాల నుండి అల్లాహ్ పవిత్రంగా ఉన్నాడు. [అల్ హష్ర్:23]
4	القُدُّوسُ	అల్ ఖుద్దూస్	పరమ పవిత్రుడు	భూమ్యాకాశాలలో ఉన్న వస్తువులన్నీ సార్వభౌముడు, పరమ పవిత్రుడు , శక్తిశాలి, వివేచనాశీలి అయిన అల్లాహ్ పవిత్రతను కొనియాడుతున్నాయి. [అల్ జుమా:1]
5	السَّلامُ	అస్ సలాం	శాంతి ప్రదాత - లోపాలన్నింటికీ అతీతుడు	ఆయనే అల్లాహ్. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు. ఆయనే రాజాధిరాజ, పరమపవిత్రుడు, లోపాలన్నింటికీ అతీతుడు, శాంతి (భద్రతల) ప్రదాత, పర్యవేక్షకుడు, సర్వశక్తుడు, బలపరాక్రమాలుగలవాడు, పెద్దరికం గలవాడు. ప్రజలు ఆయనకు కల్పించే భాగస్వామ్యాల నుండి అల్లాహ్ పవిత్రంగా ఉన్నాడు. [అల్ హష్ర్:23]

6	الْمُؤْمِنُ	అల్ మోమిన్	భద్రతనిచ్చేవాడు	ఆయనే అల్లాహ్. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు.ఆయనే రాజాధిరాజు, పరమ పవిత్రుడు, లోపాలన్నింటికీ అతీతుడు, శాంతి (భద్రతల) ప్రదాత, పర్యవేక్షకుడు, సర్వశక్తుడు, బలపరాక్రమాలుగలవాడు, పెద్దరికంగలవాడు. ప్రజలు ఆయనకు కల్పించే భాగస్వామ్యాల నుండి అల్లాహ్ పవిత్రంగా ఉన్నాడు. [అల్ హష్ర్:23]
7	الْمُهَيْمِنُ	అల్ ముహైమిన్	పర్యవేక్షకుడు	ఆయనే అల్లాహ్. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు.ఆయనే రాజాధిరాజు, పరమపవిత్రుడు, లోపాలన్నింటికీ అతీతుడు, శాంతి (భద్రతల) ప్రదాత, పర్యవేక్షకుడు, సర్వశక్తుడు, బలపరాక్రమాలుగలవాడు, పెద్దరికంగలవాడు. ప్రజలు ఆయనకు కల్పించే భాగస్వామ్యాల నుండి అల్లాహ్ పవిత్రంగా ఉన్నాడు. [అల్ హష్ర్:23]
8	الْعَزِيزُ	అల్ అజీజ్	శక్తి సంపన్నుడు	ఆయనే తాను కోరిన విధంగా మాతృగర్భాల్లో మీ రూపురేఖలను మలుస్తాడు.ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు. ఆయన శక్తిసంపన్నుడు, వివేకసంపన్నుడు కూడాను. [అల్ ఇమ్రాన్ : 6]
9	الْجَبَّارُ	అల్ జబ్బార్	బలపరాక్రమాలు గలవాడు	ఆయనే అల్లాహ్. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు.ఆయనే రాజాధిరాజు, పరమపవిత్రుడు, లోపాలన్నింటికీ అతీతుడు, శాంతి (భద్రతల) ప్రదాత, పర్యవేక్షకుడు, సర్వశక్తుడు, బలపరాక్రమాలుగలవాడు,

				పెద్దరికం గలవాడు. ప్రజలు ఆయనకు కల్పించే భాగస్వామ్యాల నుండి అల్లాహ్ పవిత్రంగా ఉన్నాడు. [అల్ హష్ర్:23]
10	الْمُتَكَبِّرُ	అల్ ముతకబ్బిర్	పెద్దరికం గలవాడు	ఆయనే అల్లాహ్. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు. ఆయనే రాజాధిరాజు, (పరమపవిత్రుడు), లోపాలన్నింటికీ అతీతుడు, శాంతి (భద్రతల) ప్రదాత, పర్యవేక్షకుడు, సర్వశక్తుడు, బలపరాక్రమాలు గలవాడు, పెద్దరికం గలవాడు. ప్రజలు ఆయనకు కల్పించే భాగస్వామ్యాల నుండి అల్లాహ్ పవిత్రంగా ఉన్నాడు. [అల్ హష్ర్:23]
11	الْخَالِقِ	అల్ ఖాలిఖ్	సృష్టికర్త	ఆయనే అల్లాహ్- సృష్టికర్త, ఉనికిని ప్రసాదించేవాడు, రూపకల్పన చేసేవాడు. అత్యుత్తమమైన పేర్లు ఆయనకు ఉన్నాయి. భూమ్యాకాశాలలో వున్న ప్రతి వస్తువూ ఆయన పవిత్రతను కొనియాడుతోంది. ఆయనే సర్వాధికుడు, వివేకవంతుడు. [అల్ హష్ర్ : 24]
12	الْبَارِئُ	అల్ బారి	ఉనికిని ప్రసాదించేవాడు	ఆయనే అల్లాహ్- సృష్టికర్త, ఉనికిని ప్రసాదించేవాడు, రూపకల్పనచేసేవాడు. అత్యుత్తమమైన పేర్లు ఆయనకు ఉన్నాయి. భూమ్యాకాశాలలో వున్న ప్రతి వస్తువూ ఆయన పవిత్రతను కొనియాడుతోంది. ఆయనే సర్వాధికుడు, వివేకవంతుడు. [అల్ హష్ర్ : 24]
13	الْمُصَوِّرُ	అల్	రూపకల్పన	ఆయనే అల్లాహ్- సృష్టికర్త, ఉనికిని

		ముసవ్విర్	చేసేవాడు	ప్రసాదించేవాడు, రూపకల్పన చేసేవాడు. అత్యుత్తమమైన పేర్లు ఆయనకు ఉన్నాయి. భూమ్యాకాశాలలో వున్న ప్రతి వస్తువూ ఆయన పవిత్రతను కొనియాడు తోంది. ఆయనే సర్వాధికుడు, వివేకవంతుడు. [అల్ హష్ర్ : 24]
14	الأَوَّلُ	అల్ అవ్వలు	మొదటివాడు - ఆది	ఆయనే మొదటివాడు, చివరివాడు. ఆయనే బాహ్యం. ఆయనే నిగూఢం. ఆయన ప్రతిదీ తెలిసినవాడు. [అల్ హదీద్:3]
15	الآخِر	అల్ ఆఖిర్	చివరివాడు	ఆయనే మొదటివాడు, చివరివాడు. ఆయనే బాహ్యం. ఆయనే నిగూఢం. ఆయన ప్రతిదీ తెలిసినవాడు. [అల్ హదీద్:3]
16	الظَّاهِرُ	అజ్ జాహిరు	బాహ్యం	ఆయనే మొదటివాడు, చివరివాడు. ఆయనే బాహ్యం. ఆయనే నిగూఢం. ఆయన ప్రతిదీ తెలిసినవాడు. [అల్ హదీద్:3]
17	البَاطِنُ	అల్బాతిను	నిగూఢం	ఆయనే మొదటివాడు, చివరివాడు. ఆయనే బాహ్యం. ఆయనే నిగూఢం. ఆయన ప్రతిదీ తెలిసినవాడు. [అల్ హదీద్:3]
18	السَّمِيعُ	అస్ సమీ	వినేవాడు	ఆయన్ని పోలిన వస్తువేదీ లేదు. ఆయన వినేవాడు, చూచేవాడు. [అష్ షూరా : 11]
19	البَصِير	అల్ బసీర్	చూసేవాడు	తన దాసుణ్ణి రాత్రికి రాత్రే మస్జిదె హరామ్ నుండి మస్జిదె అక్సా వరకు తీసుకుపోయిన అల్లాహ్ పరిశుద్ధుడు. దాని పరిసరాలను మేము శుభవంతం చేశాము. ఎందుకంటే; మేమతనికి

				మా (శక్తిసామర్థ్యాలకు సంబంధించిన) కొన్ని సూచనలను చూపదలిచాము. నిశ్చయంగా అల్లాహ్ మాత్రమే బాగా వినేవాడు, చూసేవాడు. [అల్ ఇస్రా :1]
20	الْمَوْلَى	అల్ మౌలా	సంరక్షకుడు	ఒకవేళ వారు (దారికి రాకుండా) తిరిగిపోతే అల్లాహ్‌యే మీ రక్షకుడని నమ్మండి. ఆయన ఉత్తమ సంరక్షకుడు, ఉత్తమ సహాయకుడూను. [అల్ అన్ఫాల్ :40]
21	النَّصِيرُ	అన్ నసీర్	ఉత్తమ సహాయకుడు	ఒకవేళ వారు (దారికి రాకుండా) తిరిగిపోతే అల్లాహ్‌యే మీ రక్షకుడని నమ్మండి. ఆయన ఉత్తమ సంరక్షకుడు, ఉత్తమ సహాయకుడూను. [అల్ అన్ఫాల్ :40]
22	العَفُوُّ	అల్ అఫువ్వు	అమితంగా మన్నించేవాడు	మీరు ఏదన్నా మంచి పనిని బహిర్గతంగా చేసినా, గుట్టుగా చేసినా లేక ఏదైనా చెడుగును మన్నించి వదలిపెట్టినా అల్లాహ్ అమితంగా మన్నించేవాడు, సర్వశక్తుడూ (అని తెలుసుకోండి.) [అన్ నిసా : 149]
23	القَدِيرُ	అల్ ఖదీర్	అధికారం కలవాడు	ఆయన అన్నీ తెలిసిన వాడు, అన్నింటిపై అధికారం కలవాడు. [అర్ రూమ్ :54]
24	اللَّطِيفُ	అల్ లతీఫ్	సూక్ష్మగ్రాహి	ఏమిటి, పుట్టించిన ఆయనే ఎరుగకుండా ఉంటాడా? ఆయనైతే సూక్ష్మగ్రాహి, సర్వాన్నీకనిపెట్టుకుని ఉన్నవాడు. [అల్ ముల్క్ : 14]
25	الخَبِيرُ	అల్ ఖబీర్	తెలిసినవాడు	తన దాసులపై తిరుగులేని ఆధిపత్యం,అధికారం గలవాడు ఆయనే. ఆయన అత్యంత

				వివేచనాపరుడు, అన్నీ తెలిసినవాడు. [అల్ అనామ్ : 18]
26	الوِتْرُ	అల్ విత్ర్	ఒకే ఒక్కడు	ఈ పేరు ఖుర్ఆన్ లో లేదు, కాని దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం దీని గురించి చెప్పారు: సహీహ్ బుఖారీలో అబూ హురైరా రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖించారు. "అల్లాహ్ కు తొంభై తొమ్మిది పేర్లు ఉన్నాయి. ఒక్కటి తక్కువ వంద. ఎవరైతే ఈ పేర్లను కంఠస్థం చేస్తారో(వాటి భావాలపై విశ్వసించి, దాని ప్రకారం అమలుచేస్తాడో) స్వర్గంలో ప్రవేశిస్తాడు; అల్లాహ్ (విత్ర్) ఒక్కడే మరియు విత్ర్ నే (బేసి సంఖ్యలనే) ప్రేమిస్తాడు." [అల్ బుఖారీ :6047]
27	الجَمِيلُ	అల్ జమీల్	అందమైనవాడు	సహీహ్ ముస్లింలోని హదీసులో ఇబ్న్ మసూద్ ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అన్నారు: "ఎవరి మనసులోనైనా ఆవగింజంత అహంకారం ఉన్నా, అతను స్వర్గంలో ప్రవేశించబోలడు." అప్పుడు, "ప్రతి మనిషి తన బట్టలు, పాదరక్షలు అందంగా ఉండాలని కోరుకుంటాడు కదా" అని అడిగాడు. దానికి దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అన్నారు: "అల్లాహ్ అందమైనవాడు , అందాన్ని ప్రేమిస్తాడు. అహంకారం సత్యానికి దూరం తీసుకెళుతుంది మరియు ఇతరులను నిర్లక్ష్యం చేయిస్తుంది." [ముస్లిం: 91]
28	الحَيِيُّ	అల్ హయ్యు	సిగ్గరి – సిగ్గు గల వాడు	ఈ పేరు ఖుర్ఆన్ లో లేదు, కాని సహీహ్ అబూ దావూద్ లో యాలా రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖనం ప్రకారం

				దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఒకతణ్ణి మర్మాంగాలపై ఏమీ కప్పుకోకుండా అందరూ ఉండే ప్రదేశంలో స్నానం చేయడం చూశారు. అప్పుడు ఓ విశాలమైన కొండపై ఎక్కి ఇలా అన్నారు: "అల్లాహ్ (అల్ హయ్యు) సిగ్గు గల వాడు , పవిత్ర లక్షణాలు గలవాడు. కావున మీరు స్నానం చేసేటప్పుడు మీ శరీరాన్ని (మర్మాంగాలను) కప్పుకోండి." [సహీహ్ అబూ దావూద్ : 3387]
29	السِتّيرُ	అస్ సిత్తీర్	కప్పివుంచేవాడు	ఎందరో ఈ పేరు అస్ సిత్తీర్ ను అస్ సత్తార్ గా పేర్కొన్నారు. ఇది తప్పు. ఎందుకంటే అస్ సత్తార్ ఖుర్ఆన్ మరియు హదీసుల ద్వారా నిరూపించబడలేదు. ఈ పేరు ఖుర్ఆన్ లో లేదు, కాని సహీహ్ అబూదావూద్ లో యాలా రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఒకతణ్ణి మర్మాంగాలపై ఏమీ కప్పుకోకుండా అందరూ ఉండే ప్రదేశంలో స్నానం చేయడం చూశారు. అప్పుడు ఓ విశాలమైన కొండపై ఎక్కి ఇలా అన్నారు: "అల్లాహ్ (అల్ హయ్యు) పవిత్రుడు, కప్పివుంచేవాడు . కావున మీరు స్నానం చేసేటప్పుడు మీ శరీరాన్ని (మర్మాంగాలను) కప్పుకోండి." [సహీహ్ అబూదావూద్ : 3387]
30	الكَبِيرُ	అల్ కబీర్	అందరికంటే గొప్పవాడు	ఆయన గోప్యంగా ఉన్న దానినీ, బహిర్గతమై ఉన్న దానినీ

				ఎరిగినవాడు, అందరికంటే గొప్పవాడు, సర్వోన్నతుడు. [అర్ రాద్ :9]
31	المُتَعَال	అల్ ముతఆల్	సర్వోన్నతుడు	ఆయన గోప్యంగా ఉన్న దానినీ, బహిర్గతమై ఉన్న దానినీ ఎరిగినవాడు, అందరికంటే గొప్పవాడు, సర్వోన్నతుడు. [అర్ రాద్ :9]
32	الوَاحِدُ	అల్ వాహిద్	ఏకైకుడు	"అల్లాహ్‌యే అన్నింటినీ సృష్టించినవాడు. ఆయన ఒక్కడే. ఆయన సర్వాధిక్యుడు" అని వారికి స్పష్టంగా చెప్పు. [అర్ రాద్ : 16]
33	القَهَّارُ	అల్ ఖహ్హార్	సర్వాధిక్యుడు	"అల్లాహ్‌యే అన్నింటినీ సృష్టించినవాడు. ఆయన ఒక్కడే. ఆయన సర్వాధిక్యుడు" అని వారికి స్పష్టంగా చెప్పు. [అర్ రాద్ : 16]
34	الحَقُّ	అల్ హఖ్	సత్యం	అల్లాహ్‌యే సత్యం గనక, మృతులను తిరిగి బ్రతికించేవాడు ఆయనే గనక, అన్నింటిపై ఆయనే అధికారం కలవాడు గనక ఇదంతా జరుగుతోంది సుమా! [అల్ హజ్ : 6]
35	المُبِينُ	అల్ ముబీన్	సత్యాన్ని స్పష్టపరిచేవాడు	ఆ రోజు అల్లాహ్ వారికి న్యాయబద్ధంగా పూర్తి ప్రతిఫలాన్ని (శిక్షను) ఇస్తాడు. అప్పుడు అల్లాహ్‌యే సత్యమనీ, (ఆయనే సత్యాన్ని) స్పష్టపరచేవాడనీ వారు తెలుసుకుంటారు. [నూర్:25]
36	القَوِيُّ	అల్ ఖవీ	బలవంతుడు	నిస్సందేహంగా నీ ప్రభువు బలవంతుడు, ఆధిక్యతగలవాడు. [హూద్: 66]
37	المَتِينُ	అల్ మతీన్	మహాబలుడు	అల్లాహ్‌యే స్వయంగా అందరికీ ఉపాధిని సమకూర్చేవాడు. ఆయన

				మహాశక్తిశాలి, మహాబలుడు. [అద్ ధారియాత్ : 58]
38	الحَيُّ	అల్ హయ్యు	నిత్యసజీవుడు	ఎన్నటికీ మరణించనివాడూ, నిత్యుడూ అయిన అల్లాహ్‌ను నమ్ముకో. స్తోత్ర సమేతంగా ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉండు. తన దాసుల పాపాలను గురించి తెలుసుకునేందుకు ఆయన ఒక్కడే చాలు. [అల్ ఫుర్ఖాన్ : 58]
39	القَيُّومُ	అల్ ఖయ్యూం	ఆధార భూతుడు	(ఆనాడు) అందరి ముఖాలు సజీవుడు, ఆధార భూతుడు అయిన అల్లాహ్ ఎదుట పూర్తిగా క్రిందికి వాలి ఉంటాయి. నిశ్చయంగా దుర్మార్గం (బరువు) మోసేవాడు నాశనమవుతాడు. [తాహా: 111]
40	العَلِيُّ	అల్ అలియ్యు	మహోన్నతుడు	ఆకాశాలలో, భూమిలో ఉన్నవన్నీ ఆయనవే. ఆయన మహోన్నతుడు, చాలా గొప్పవాడు. [అష్ షూరా : 4]
41	العَظِيمُ	అల్ అజీమ్	మహిమాన్వితుడు	"వాడు మహిమాన్వితుడు అల్లాహ్‌ను విశ్వసించేవాడూ కాదు, [అల్ హాఖ్ఖ : 33]
42	الشَّكُورُ	అష్ షుకూర్	సన్మానించేవాడు	వారికి వారి ప్రతిఫలాలు (అల్లాహ్) పూర్తిగా ఇవ్వటానికి, తన కృపతో ఆయన వారికి మరింతగా ప్రసాదించటానికిగాను (వారు ఈ విధానాన్ని అవలంబిస్తున్నారు). నిశ్చయంగా ఆయన అమితంగా క్షమించేవాడు, సన్మానించేవాడు. [ఫాతిర్: 30]

43	الحَلِيمُ	అల్ హలీమ్	మృదు స్వభావుడు	అల్లాహ్ క్షమాశీలి, మృదు స్వభావుడు కూడా. [అల్ బఖర : 225]
44	الوَاسِعُ	అల్ వాసి	విస్తృతి కలవాడు	తూర్పు పడమరలకు అధిపతి అల్లాహ్‌యే. మీరు మీ ముఖాన్ని ఏవైపుకు త్రిప్పినా, అటు అల్లాహ్ సమ్ముఖం లభిస్తుంది. నిస్సందేహంగా అల్లాహ్ విస్తృతి కలవాడు, సర్వమూ తెలిసినవాడు. [అల్ బఖర : 115]
45	العَلِيمُ	అల్ అలీమ్	సర్వ జ్ఞాని	వారి బారి నుండి (రక్షించటానికి) నీకు అల్లాహ్ చాలు. ఆయన అంతావినేవాడు, సర్వ జ్ఞాని . [అల్ బఖర : 137]
46	التَّوابُ	అత్ తవ్వాబు	పశ్చాత్తాపాన్నిస్వీకరించేవాడు	అప్పుడు ఆదం (అలైహిస్సలాం) తన ప్రభువు నుంచి కొన్ని మాటలు నేర్చుకుని (పశ్చాత్తాపం చెందారు.) అల్లాహ్ ఆయన పశ్చాత్తాపాన్ని ఆమోదించాడు. నిశ్చయంగా ఆయన పశ్చాత్తాపాన్ని స్వీకరించేవాడు, కరుణించేవాడు కూడాను. [అల్ బఖర : 37]
47	الحَكِيمُ	అల్ హకీమ్	వివేకవంతుడు	''మా ప్రభూ! నీ వాక్యాలను వారికి చదివి వినిపించే, గ్రంథజ్ఞానాన్ని నేర్పించే, విజ్ఞతా వివేచనలను విడమరచి చెప్పే, వారిని పరిశుద్ధ పరచే ఒక ప్రవక్తను స్వయంగా వారి జాతి నుండే వారిలో ప్రభవింప జెయ్యి. నిస్సందేహంగా నీవు సర్వాధికుడవు, వివేకవంతుడవు.''

				[అల్ బఖర : 129]
48	الغَنِيُّ	అల్ ఘనియ్యు	ఏ అక్కరా లేనివాడు	ఇంకా నీ ప్రభువు ఏ అక్కరా లేనివాడు, కనికరించేవాడు. ఆయన గనక తలచుకుంటే మీ అందరినీ తుదముట్టించి, మిమ్మల్ని వేరొక వంశం నుంచి పుట్టించినట్లే, మీ స్థానంలో తాను కోరినవారిని వసింపజేస్తాడు. [అల్ అనామ్ : 133]
49	الكَرِيمُ	అల్ కరీమ్	ఉదాత్తుడు	ఓ మానవుడా! ఉదాత్తుడైన నీ ప్రభువు పట్ల ఏ విషయం నిన్నుమోసంలో పడవేసింది? [అల్ ఇన్ఫితార్ :6]
50	الأَحَدُ	అల్ అహద్	ఒక్కడు - అద్వితీయుడు	(ఓ ముహమ్మద్-స!) వారికి ఇలా చెప్పు: ఆయన అల్లాహ్ (నిజమైన ఆరాధ్యుడు) ఒక్కడు, అద్వితీయుడు. [అల్ ఇఖ్లాస్ : 1]
51	الصَّمَدُ	అస్ సమద్	నిరపేక్షాపరుడు	(ఓ ముహమ్మద్-స!) వారికి ఇలా చెప్పు: ఆయన అల్లాహ్ (నిజమైన ఆరాధ్యుడు) ఒక్కడు. అల్లాహ్ నిరపేక్షాపరుడు. (ఎవరి అవసరం లేని వాడు). [అల్ ఇఖ్లాస్ : 1-2]
52	القَرِيبُ	అల్ ఖరీబ్	సమీపంలో ఉన్నవాడు	....కాబట్టి మీరు మన్నింపు కోసం ఆయన్నే వేడుకోండి, ఆయన వైపుకే మరలండి (పశ్చాత్తాపం చెందండి). నిశ్చయంగా నా ప్రభువు చాలా సమీపంలో ఉన్నాడు. ఆయన ప్రార్థనలను ఆలకించి ఆమోదిస్తాడు'' అని చెప్పాడు. [హూద్: 61]

53	المُجيبُ	అల్ ముజీబ్	ఆలకించేవాడు/ ఆమోదించేవాడు	....కాబట్టి మీరు మన్నింపు కోసం ఆయన్నే వేడుకోండి, ఆయన వైపుకే మరలండి (పశ్చాత్తాపం చెందండి). నిశ్చయంగా నా ప్రభువు చాలా సమీపంలో ఉన్నాడు. ఆయన ప్రార్థనలను ఆలకించి ఆమోదిస్తాడు'' అని చెప్పాడు. [హూద్: 61]
54	الغفُورُ	అల్ ఘఫూర్	అమితంగా క్షమించేవాడు	(ఓ ప్రవక్తా!) నేను అమితంగా క్షమించేవాడిననీ, అపారంగా కరుణించేవాడిననీ, నా దాసులకు తెలియజేయి. [అల్ హిజ్ర్ : 49]
55	الوَدُودُ	అల్ వదూద్	అమితంగా ప్రేమించేవాడు	ఆయనే అపారంగా క్షమించేవాడు, అమితంగా ప్రేమించేవాడు. పీఠాధిపతి, ఘనతగలవాడు. [అల్ బురూజ్ : 14-15]
56	الوَلِيُّ	అల్ వలీ	కార్యసాధకుడు	ప్రజలు ఆశలన్నీ వదులుకున్న మీదట (ఆకాశం నుంచి) వర్షాన్ని కురిపించేవాడు ఆయనే. ఆయనే తన కారుణ్యాన్ని వ్యాపింప జేస్తున్నాడు. ఆయనే కార్యసాధకుడు, ప్రశంసనీయుడు. [అష్ షూరా : 28]
57	الحَميدُ	అల్ హమీద్	ప్రశంసనీయుడు	ప్రజలు ఆశలన్నీ వదులుకున్న మీదట (ఆకాశం నుంచి) వర్షాన్ని కురిపించేవాడు ఆయనే. ఆయనే తన

				కారుణ్యాన్ని వ్యాపింప జేస్తున్నాడు. ఆయనే కార్యసాధకుడు, ప్రశంసనీయుడు. [అష్ షూరా : 28]
58	الحَفيظُ	అల్ హాఫీజ్	కనిపెట్టుకుని ఉండేవాడు	నీ ప్రభువు ప్రతి విషయాన్నీ కనిపెట్టుకుని ఉన్నాడు. [సబా: 21]
59	الْمَجِيد	అల్ మజీద్	మహా గౌరవవంతుడు	దానికి దైవదూతలు, ''నువ్వు దైవశక్తి పట్ల ఆశ్చర్యపడుతున్నావా?! (ఇబ్రాహీము) ఇంటివారలారా! మీపై అల్లాహ్ కారుణ్యం, ఆయన శుభాలు కురియుగాక! నిశ్చయంగా ఆయన స్తుతించదగినవాడు, మహా గౌరవం కలవాడు'' అని చెప్పారు. [హూద్: 73]
60	الفَتَّاحُ	అల్ ఫత్తాహ్	తీర్పులు చేసేవాడు పరిష్కరించేవాడు	"మన ప్రభువు మనందరినీ సమావేశపరచి ఆ తరువాత మన మధ్య సత్యబద్ధంగా తీర్పు చేస్తాడు.ఆయన తీర్పులు చేసేవాడు, సర్వం తెలిసినవాడు" అని చెప్పు. [సబా: 26]
61	الشَّهيدُ	అష్ షహీద్	సాక్షి	(ఇంకా ఈ విధంగా) చెప్పు: "ఒకవేళ నేను మీ నుండి ఏదన్నా ప్రతిఫలాన్ని ఆపేక్షించి ఉంటే, దాన్ని మీరే ఉంచుకోండి. నాకు ప్రతిఫలం ఇచ్చే బాధ్యత అల్లాహ్‌ది. ఆయన ప్రతి దానికీ సాక్షిగా ఉన్నాడు." [సబా: 47]
62	المُقَدِّمُ	అల్ ముఖద్దిమ్	ముందుకు తెచ్చేవాడు	ఈ పేరు ఖుర్ఆన్ లో లేదు, కాని దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం చెప్పారని బుఖారీ, ముస్లిం హదీసులలో

				ఇబ్న్ అబ్బాస్ రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖించారు: "ఓ అల్లాహ్! ప్రశంసలన్నీ నీ కొరకే, నీవే భూమ్యాకాశాలను పట్టుకుని ఉన్నావు....ఇలా అన్నప్పుడు: ..... గతించిన, జరగబోయే నా పాపాలను మన్నించు; నేను దాచినవి బయటపెట్టినవి ముందుకు తెచ్చేవా డవు నువ్వే, వెనుకకు నెట్టేవాడివి నువ్వే, నీవు తప్ప ఆరాధనకు అర్హులు ఎవ్వరూ లేరు లేదా నిజమైన అల్లాహ్ నువ్వు తప్ప ఎవ్వరూ లేరు." [బుఖారీ: 1069]
63	الْمُؤَخِّرُ	అల్ ముఅఖ్ఖిరు	వెనుకకునెట్టేవాడు	ఈ పేరు ఖుర్ఆన్ లో లేదు, కాని దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం చెప్పారని బుఖారీ, ముస్లిం హదీసులలో ఇబ్న్ అబ్బాస్ రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖించారు: "ఓ అల్లాహ్! ప్రశంసలన్నీ నీ కొరకే, నీవే భూమ్యాకాశాలను పట్టుకుని ఉన్నావు....ఇలా అన్నప్పుడు: ..... గతించిన, జరగబోయే నా పాపాలను మన్నించు; నేను దాచినవి బయటపెట్టినవి ముందుకు తెచ్చేవాడివి నువ్వే, వెనుకకు నెట్టేవా డవు నువ్వే, నీవు తప్ప ఆరాధనకు అర్హులు ఎవ్వరూ లేరు లేదా నిజమైన అల్లాహ్ నువ్వు తప్ప ఎవ్వరూ లేరు." [బుఖారీ: 1069]
64	الْمَلِيك	అల్ మలీకు	అధినాయకుడు	సర్వశక్తుడు అయిన అధినాయకుడు (అల్లాహ్) దగ్గర సత్యంతో కూడిన, గౌరవప్రదమైన సదస్సులో ఉంటారు. [అల్ ఖమర్ : 55]

65	الْمَقْتَدِرُ	అల్ ముఖ్ తదిర్	అన్నింటిపై అధికారం కలవాడు	అల్లాహ్ అన్నింటిపై అధికారం కలిగి ఉన్నాడు. [అల్ కహఫ్ : 45]
66	الْمُسَعِّرُ	అల్ ముసయ్యిర్	పెంచేవాడు మరియు తగ్గించేవాడు (తన ఇష్టానుసారం)	ఈ పేరు ఖుర్ఆన్ లో లేదు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం దీని గురించి చెప్పారు: ఇది సున్నత్ ప్రకారం నిరూపించబడింది. ఈ పేరు అత్ తిర్మిజి, అబూ దావూద్, ఇబ్న్ మాజా, అహ్మద్ లలో ఉంది. వీటన్నింటిని షేక్ అల్బాని ధృవీకరించారు. అనస్ రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖనం ప్రకారం: "ప్రజలు అన్నారు: 'ఓ దైవప్రవక్తా! ధరలు పెరిగిపోయాయి, కావున మీరు ధరలను నిర్ణయించండి.' దానికి దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అన్నారు: 'పెంచడం తగ్గించడం అల్లాహ్ చేతుల్లో ఉంది. (అతని ఇష్టప్రకారం, ఉదాహరణకు: ధరలు, సామగ్రులు, ఆయుష్షు), ఆయనే ఆపుతాడు, ఆయనే ఇస్తాడు, ఆయనే పోషిస్తాడు, నేను అల్లాహ్ ను కలిసినప్పుడు , మీకు మీ రక్తంలో లేదా ధనంలో అన్యాయం జరిగిందని నాపై ఆరోపణ చేసే అవకాశమే ఉండదని భావిస్తున్నాను." [అబూ దావూద్ : 3451, అత్ తిర్మిజి : 1314, ఇబ్న్ మాజా : 2200]
67	الْقَابِضُ	అల్ ఖాబిజ్	ఆపేవాడు	ఈ పేరు ఖుర్ఆన్ లో లేదు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం దీని గురించి చెప్పారు: ఇది సున్నత్ ప్రకారం నిరూపించబడింది. ఈ పేరు అత్ తిర్మిజి, అబూ దావూద్, ఇబ్న్ మాజా, అహ్మద్

				లలో ఉంది. వీటన్నింటిని షేక్ అల్బాని ధృవీకరించారు. అనస్ రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖనం ప్రకారం: “ప్రజలు అన్నారు: ‘ఓ దైవప్రవక్తా! ధరలు పెరిగిపోయాయి, కావున మీరు ధరలను నిర్ణయించండి.’ దానికి దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అన్నారు: ‘పెంచడం, దించడం అల్లాహ్ చేతుల్లో ఉంది. (అతని ఇష్టప్రకారం, ఉదాహరణకు: ధరలు, సామగ్రులు, ఆయుషు), ఆయనే ఆపుతాడు, ఆయనే ఇస్తాడు, ఆయనే పోషిస్తాడు, నేను అల్లాహ్ ను కలిసినప్పుడు , మీకు మీ రక్తంలో లేదా ధనంలో అన్యాయం జరిగిందని నాపై ఆరోపణ చేసే అవకాశమే ఉండదని భావిస్తున్నాను.” [అబూ దావూద్ : 3451, అత్ తిర్మిజి : 1314, ఇబ్న్ మాజా : 2200]
68	الْبَاسِطُ	అల్ బాసిత్	ఎక్కువగా ఇచ్చేవాడు	ఈ పేరు కూడా మునుపటి అల్లాహ్ పేర్లతో : అల్ ముసయ్యిర్ మరియు అల్ ఖాబిజ్ లతో పాటు పైన పేర్కొన్న సహీహ్ (ధృవీకరించబడిన) హదీసులలో ఉంది. ఆయనే ఆపుతాడు, ఆయనే ఇస్తాడు, ఆయనే పోషిస్తాడు,
69	الرَّازِق	ఆర్ రాజిఖ్	ఉపాధి ప్రదాత	అప్పుడు మర్యమ్ కుమారుడగు ఈసా ఇలా వేడుకున్నాడు : "ఓ అల్లాహ్! మా ప్రభూ! ఆకాశం నుంచి మాపై ఆహారంతో నిండిన పళ్ళాన్ని దించు. అది మా కొరకు, అనగా మాలోని

				తొలివారు, తుదివారందరికీ సంతోషకరమైన విషయం (పండుగ) కావాలి. ఇంకా నీ తరఫున అది ఒక సూచన కాగలగాలి. నీవు మాకు ఆహారం ప్రసాదించు. నీవు అందరికన్నా శ్రేష్ఠమైన ఉపాధి ప్రదాత వు.''[అల్ మాయిదా : 114]
70	القَاهِرُ	అల్ ఖాహిర్	తిరుగులేని ఆధిపత్యం గలవాడు	తన దాసులపై తిరుగులేని ఆధిపత్యం, అధికారం గలవాడు ఆయనే. ఆయన అత్యంత వివేచనాపరుడు, అన్నితెలిసినవాడు. [అల్ అనామ్ : 18]
71	الديَّانُ	అద్ దయ్యాన్	ప్రజల కర్మల ప్రకారం వారి మధ్య న్యాయం చేసేవాడు	ఈ పేరు ఖుర్ఆన్ లో లేదు. కాని దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం సెలవిచ్చారు: అల్ బుఖారీలోని హదీసులో జబీర్ ఉటంకించారు, అబ్దుల్లా ఇబ్న్ ఉనైస్ రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖించారు: నేను దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అనగా విన్నాను: "అల్లాహ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తాడు. దగ్గర ఉన్న వారు కూడా వింటారు, దూరం ఉన్న వారు కూడా వింటారు; 'నేను అల్ మాలిక్ (రాజాధిరాజు), నేను అద్ దయ్యాన్ (ప్రజల మధ్య న్యాయం చేసేవాడు, వారి కర్మల ప్రకారం)." [బుఖారీ: 6/2719]
72	الشَّاكِرُ	అష్ షాకిర్	ఆదరించేవాడు	నిస్సందేహంగా సఫా మర్వాలు అల్లాహ్ చిహ్నాల లోనివి. కనుక కాబా గృహాన్ని (సందర్శించి) హజ్ ఉమ్రాహ్‌లు

				చేసేవారు వాటి మధ్య ప్రదక్షిణ చేస్తే అందులో ఏమాత్రం తప్పులేదు. స్వచ్ఛందంగా ఎవరైనా ఏదైనా సత్కార్యం చేస్తే అల్లాహ్ ఆదరించేవాడు, తెలుసుకునేవాడు. [అల్ బఖర : 158]
73	الْمَنَّانُ	అల్ మన్నాన్	ఉపకారము చేసేవాడు	ఈ పేరు ఖుర్ఆన్ లో రాలేదు, కాని దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం దీని గురించి చెప్పారు: ఈ హదీసు అబూ దావూద్ లోనిది. దీన్ని షేక్ అల్బానీ ధృవీకరించారు. అనస్ రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖించారు: మేము దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లంతో పాటు కూర్చుని ఉన్నాము. ఓ వ్యక్తి ప్రార్థిస్తూ ఇలా దుఆ చేశాడు: "ఓ అల్లాహ్! ప్రశంసలన్నీ నీకే కావున నేను నీకు అర్థిస్తున్నాను; నీవు తప్ప ఆరాధ్యానికి అర్హుడు ఎవ్వడూ లేడు, [నీవు ఒక్కడివే, నీకు భాగస్వాములు లేరు]; మాపై ఉపకారం చేసేవాడవు ; భూమ్యాకాశాలను సృష్టించిన వాడవు; చాలా ఘనత, గౌరవం కలవాడవు; ఓ సజీవుడా, ఓ ఎప్పటికీ ఉండేవాడడా; నేను నీకు అర్థిస్తున్నాను – నాకు స్వర్గ వనాలు ప్రసాదించు, నరకాగ్ని నుంచి కాపాడు.]" అప్పుడు దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం తన అనుచరులతో ఇలా అన్నారు, 'అతడు దేనితో ప్రార్థించాడో తెలుసా?' "అల్లాహ్ కు , అతని ప్రవక్తకు బాగా తెలుసు" అని

				అనుచరులు జవాబిచ్చారు. దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అన్నారు, 'ఎవరి చేతిలోనైతే నా ప్రాణం ఉందో (అల్లాహ్) అతని ప్రమాణంగా, ఈ వ్యక్తి అల్లాహ్ శక్తివంతమైన పేరుతో ప్రార్థించాడు. ఈ పేరుతో ప్రార్థిస్తే అల్లాహ్ జవాబిస్తాడు, అడిగితే ఇస్తాడు." [సహీహ్ అబూ దావూద్ : 1325]
74	القَادِرُ	అల్ ఖాదిర్	ఖచ్చితంగా లెక్కించే శక్తి గలవాడు	మేము తగు రీతిలో లెక్కవేశాము .ఆహా! మేము ఎంత ఖచ్చితంగా లెక్కించే శక్తిగలవారమో! [అల్ ముర్సలాత్ : 23]
75	الخَلاَّقُ	అల్ ఖల్లాఖ్	మహోన్నత సృష్టికర్త	భూమ్యాకాశాలనే పుట్టించినవాడు వీరిలాంటి వారిని (తిరిగి) పుట్టించలేడా?ఎందుకు పుట్టించలేడు? ఆయనే అన్నీ తెలిసిన మహోన్నత సృష్టికర్త. [యాసీన్: 81]
76	المَالِكُ	అల్ మాలికు	విశ్వరాజ్యాధిపతి	(ఓ ముహమ్మద్!) ఈ విధంగా పలుకు: "ఓ అల్లాహ్! విశ్వరాజ్యాధిపతీ! నీవు కోరిన వారికి రాజ్యాధికారం ఇస్తావు. నీవు కోరిన వారి నుండి రాజ్యాన్ని లాక్కుంటావు. నీవు కోరిన వారికి గౌరవమొసగుతావు. నీవు కోరినవారిని పరాభవానికి గురిచేస్తావు. సమస్త మేళ్లూ నీ చేతిలోనే ఉన్నాయి. నిశ్చయంగా నీవు ప్రతి వస్తువుపైన అధికారం కలవాడవు. [అల్ ఇమ్రాన్ : 26]
77		అర్ రజ్జాఖ్	మహోన్నత ఉపాధి	

	الرَّزَّاقُ		ప్రదాత	అల్లాహ్‌యే స్వయంగా అందరికీ ఉపాధిని సమకూర్చేవాడు. ఆయన మహాశక్తిశాలి, మహాబలుడు. [అద్ ధారియాత్ : 58]
78	الوَكيلُ	అల్ వకీల్	కార్యసాధకుడు	''అవిశ్వాస జనులు మీకు వ్యతిరేకంగా భారీ సైన్యాన్ని మోహరించి ఉన్నారు. మీరు వారికి భయపడండి'' అని ప్రజలు వారితో అన్నప్పుడు, ఆ మాట వారి విశ్వాసాన్ని మరింతగా పెంచింది. దానికి జవాబుగా, ''మాకు అల్లాహ్ చాలు. ఆయన చాలా మంచి కార్యసాధకుడు'' అని వారన్నారు. [అల్ ఇమ్రాన్ : 173]
79	الرَّقيبُ	అర్ రఖీబ్	కనిపెట్టుకుని ఉండేవాడు	.....నీవు నన్ను పైకిలేపుకున్న తరువాత నువ్వే వారిని కనిపెట్టుకుని ఉన్నావు. వాస్తవానికి అన్ని విషయాలను కనిపెట్టుకుని ఉండేవాడవు నువ్వే. [మాయిదా: 117]
80	المُحْسِنُ	అల్ ముహ్సిన్	పేర్లు, లక్షణాలు, మంచితనంలో సంపూర్ణుడు	ఈ హదీసును అత్ తబరాని ఉల్లేఖించారు మరియు అల్ అల్బాని దీన్ని ధృవీకరించారు. అనస్ రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అన్నారు: "మీరు ఏదైనా నిర్ణయం తీసుకున్నప్పుడు న్యాయం చేయండి, మంచి విధంగా జిబహ్ చేయండి, నిశ్చయంగా అల్లాహ్ మంచి పనుల్లో సంపూర్ణుడు మరియు మంచిని ప్రేమిస్తాడు." [తబరాని మజ్మఅ కబీర్ లో : హదీస్ 7114 నుండి 7123, ముసన్నఫ్ అబ్దుర్ రజ్జాఖ్ 4/492]

81	الحَسِيبُ	అల్ హసీబ్	ప్రతి దానికీ లెక్క తీసుకునేవాడు	ఎవరయినా మీకు 'సలాం' చేసినప్పుడు మీరు అంతకంటే ఉత్తమరీతిలో జవాబు ఇవ్వండి లేదా కనీసం అదే విధంగానైనా చెప్పండి. నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదానికీ లెక్కతీసుకుంటాడు. [అన్ నిసా : 86]
82	الشَّافِي	అష్ షాఫి	వైద్యుడు/ స్వస్థత ప్రదాత	ఆయిషా రజిఅల్లాహుఅన్హా ఉల్లేఖనం: దైవప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం దగ్గరకు రోగగ్రస్తున్ని తీసుకు వచ్చినా లేదా దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం రోగానికి గురి అయినా ఇలా చెప్పేవారు: "ఓ అల్లాహ్! మానవుల ప్రభువు! రోగాన్ని దూరం చెయ్యి, రోగికి ఆరోగ్యాన్ని ప్రసాదించు, నీవే స్వస్థత ప్రదాతవి, నీ వైద్యము తప్ప ఎలాంటి వైద్యము పనికిరాదు; నీ వైద్యము ఎలాంటి రోగాన్ని మిగల్చదు." [బుఖారీ: వైద్య భాగం: 5/2147]
83	الرَّفِيقُ	అర్ రఫీఖ్	వాత్సల్యభరితుడు / ఔదార్య వంతుడు	ఆయిషా రజిఅల్లాహుఅన్హా ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అన్నారు : "ఓ ఆయిషా, అల్లాహ్ చాలా వాత్సల్యభరితుడు మరియు వాత్సల్యాన్ని ప్రేమిస్తాడు. వాత్సల్యానికి, ఔదార్యానికి ఇచ్చే ప్రతిఫలం ఇతర మంచి పనులకు ఇచ్చే ప్రతిఫలం కన్నా ఎక్కువగా ఉంటుంది." [ముస్లిం: 4/2003]
84	المُعْطِي	అల్ ముతీ	ఇచ్చేవాడు/ ప్రసాదించేవాడు	ముఆవియా రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా

				ప్రవచించారు: “అల్లాహ్ ఎవరినైనా మంచి చేయాలనుకుంటే అతణ్ణి ఇస్లాం వైపుకు తీసుకువస్తాడు, అల్లాహ్ **ఇచ్చేవాడు**, నేను అల్ ఖాసింను (పంచేవాడిని), అల్లాహ్ తలచే అంతిమ దినం వచ్చేవరకు ఈ(ముస్లిం) రాజ్యం ఇతరులపై విజయం సాధిస్తూ ఉంటుంది.” [బుఖారీ: 3/1143]
85	الْمُقِيتُ	**అల్ ముఖీత్**	అదుపు అజమాయిషీ కలవాడు	ఎవరయినా ఒక మంచి పనికోసం సిఫారసు చేస్తే, అతనికి అందులో కొంత భాగం లభిస్తుంది. మరెవరయినా ఒక చెడు పనికోసం సిఫారసు చేస్తే, ఆ పాపంలో అతనికి వాటా ఉంటుంది. అల్లాహ్ అన్నింటిపై **అదుపు అజమాయిషీ** కలవాడు. [అన్ నిసా : 85]
86	السَّيِّدُ	**అస్ సైదు**	యజమాని	అబ్దుల్లా ఇబ్న్ శిఖ్ఖీర్ రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖించారు: “నేను బనూ ఆమిర్ ప్రతినిధి బృందంతోపాటు దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం వద్దకు వెళ్లి, ‘మీరు మా సయ్యిద్ (యజమాని)’ అని అన్నాము. దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా జవాబిచ్చారు: **“అస్ సయ్యిద్ (యజమాని)** మహోన్నతుడు, శుభావంతుడైన అల్లాహ్.” మేము అన్నాము: “మీరు మా అందరిలో ఉత్తములు.” అప్పుడు దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అన్నారు: “మీరు చెప్పదలచింది విడమరచి చెప్పండి, లేకుంటే షైతాను మిమ్మల్ని

				ఆవహిస్తాడు." [సహీహ్ అబూ దావూద్ : 4021]
87	الطَّيِّبُ	అత్ తయ్యిబ్	పరిశుద్ధుడు	అబూ హురైరా రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అన్నారు: "ఓ ప్రజలారా, అల్లాహ్ పరిశుద్ధుడు, పరిశుద్ధతనే స్వీకరిస్తాడు." [సహీహ్ ముస్లిం : 2/703 : 1015]
88	الحَكَمُ	అల్ హకం	నిర్ణయాధికారి	హాని ఇబ్న్ యాజిద్ రజిఅల్లాహుఅన్హు గారి కొడుకు షురైహ్ ఉల్లేఖించారు: హాని తనవారితో కలసి దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం వద్దకు వెళ్లారు. అప్పుడు ప్రజలు అతణ్ణి (హాని) అతని మారుపేరు అబుల్ హకం అని పిలిచారు. అప్పుడు దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం అతణ్ణి పిలిచి అతనితో ఇలా అన్నారు: "అల్లాహ్ నిర్ణయాధికారి, నిర్ణయం తీసుకునే హక్కు అల్లాహ్ కే ఉంది. నీకు అబుల్ హకం అని ఎందుకు పిలుస్తున్నారు?" "నా ప్రజల్లో ఏదైనా వివాదం తలెత్తితే వారు నా దగ్గరకు వస్తారు. నేను వారి మధ్య పరిష్కారం చేస్తాను. ఇరువురూ నా నిర్ణయాన్ని ఆమోదిస్తారు" అని అయన అన్నారు. అప్పుడు దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అన్నారు: "ఇది చాలా మంచి విషయం. నీకు ఎంతమంది పిల్లలు?" దానికి అతను 'నాకు షురై, ముస్లిం, అబ్దుల్లా' ఉన్నారు అని అన్నాడు. 'అందులో పెద్దవారు

				ఎవరు?' అని అడిగారు దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం. 'షురై' అని నేను అన్నాను. దానికి దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అన్నారు: 'నీవు అబూ షురై అవుతావు." [సహీహ్ అబూ దావూద్ : 4145]
89	الأَكْرَمُ	అల్ అక్రం	సత్కరించే వాడు	నువ్వు చదువుతూ పో. నీ ప్రభువు సత్కరించే వాడు . [అల్ అలఖ్ : 3]
90	البَرُّ	అల్ బర్ర్	సద్వ్యవహారం చేసేవాడు	"మేము ఇది వరకే ఆయన్ని ఆరాధిస్తూ ఉండేవారం. నిశ్చయంగా ఆయన సద్వ్యవహారం చేసేవాడు, దయాకరుడు."[అత్తూర్ : 28]
91	الغَفَّارُ	అల్ ఘఫ్ఫార్	మహా గొప్ప క్షమాశీలి	"ఆయన భూమ్యాకాశాలకు, వాటి మధ్యనున్న సమస్తానికీ ప్రభువు. ఆయన శక్తిశాలి, మహా గొప్ప క్షమాశీలి." [స్వాద్: 66]
92	الرَّءُوفُ	అర్ రవూఫ్	ప్రేమమయుడు	అల్లాహ్ దయానుగ్రహాలే గనక మీపై లేకపోయినట్లయితే (మీ నిర్వాకానికి గాను ఇప్పటికే శిక్ష అవతరించేది). అల్లాహ్ ప్రేమమయుడు, కనికరంకలవాడు (కాబట్టి సరిపోయింది). [అన్ నూర్ : 20]
93	الوَهَّابُ	అల్ వహ్హాబ్	గొప్పదాత	(వారు ఇలా వేడుకుంటూ ఉంటారు:) "మా ప్రభూ! సన్మార్గ భాగ్యం ప్రసాదించిన తరువాత మా హృదయాలలో వక్రతను రానీయకు. నీ వద్ద నుంచి మాకు

				కారుణ్యాన్ని ప్రసాదించు. నిశ్చయంగా నీవే గొప్పదాతవు."[అల్ ఇమ్రాన్ : 8]
94	الجوَادُ	అల్ జవాద్	మహా గొప్పగా ప్రసాదించేవాడు	ఇబ్న్ అబ్బాస్ రజిఅల్లాహుఅన్హు మరియు సాద్ ఇబ్న్ అబీ వఖ్ఖాస్ రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ఇలా అన్నారు: "నిశ్చయంగా అల్లాహ్ మంచిని ప్రసాదించేవాడు (చాలా ఔదార్యం గలవాడు), ఔదార్యాన్ని ఇష్టపడతాడు, ఉత్తమ ప్రవర్తనను ప్రేమిస్తాడు మరియు చెడ్డ ప్రవర్తనను ద్వేషిస్తాడు." [సిల్సిలా అస్ సహీహా: 1378]
95	السُّبُّوحُ	అస్ సుబ్బూహ్	పవిత్రుడు	ఆయిషా రజిఅల్లాహుఅన్హా ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం రుకూ మరియు సజ్దాలలో ఇలా అనేవారు: " పవిత్రుడు, పరిశుద్ధుడు - మా ప్రభువు దూతల మరియు ఆత్మల ప్రభువు" [సహీహ్ ముస్లిం :1/353 : 487]
96	الوَارِثُ	అల్ వారిస్	వారసుడు	ప్రాణం పోసేదీ, ప్రాణం తీసేది కూడా మేమే. (ఎట్టకేలకు) వారసులం కూడా మేమే. [అల్ హిజ్ర్ : 23]
97	الرَّبُّ	అర్ రబ్	ప్రభువు	కృపాశీలుడైన ప్రభువు తరఫున వారికి 'సలామ్' చెప్పబడుతుంది. [యాసీన్: 58]
98	الأَعْلى	అల్ ఆలా	సర్వోన్నతుడు	(ఓ ప్రవక్తా!) సర్వోన్నతుడైన నీ ప్రభువు

				నామం యొక్క పవిత్రతను కొనియాడు. [అల్ ఆలా : 1]
99	الإلهُ	అల్ ఇలాహ్	ఆరాధ్యదైవం	మీ అందరి ఆరాధ్యదైవం ఒకే ఆరాధ్యదైవం. ఆయన తప్ప మరో ఆరాధ్యదైవం లేనేలేడు. ఆయన అపార కరుణామయుడు, పరమకృపాశీలుడు. [అల్ బఖర : 163]







రచయిత ఒక చూపులో

పేరు సయ్యిద్ అబ్దుస్సలామ్. పుట్టింది తమిళనాడులోని అమ్మమ్మ ఊరైన వాలాజబాద్. పెరిగింది చిత్తూరు జిల్లాలోని కుగ్రామం నెరబైలు, పాత తురక పల్లి.   ప్రాథమిక విద్య స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాల. పై చదువులు దారుస్సలామ్ కాలేజీ (ఉమరాబాద్)

ప్రస్తుతం ఉంటున్నది కువైట్ దేశంలో. రాసిన మొదటి వ్యాసం నమాజు ప్రాశస్త్యం - 2005 గీటురాయి మాస పత్రికలో. ప్రస్తుతం నెలవంక మాస పత్రిక ప్రధాన సంపాదకులు. ప్రచురితమైన పుస్తకాలు ముఖబందిత మధుకలశం, హజ్జ్ ఆదేశాలు. అనురాగ రావం. టెలికాస్ట్ అయినా ప్రోగ్రాములు KTV2, మెర్సీ మరియు స్ఫూర్తి చానల్స్ లో వివిధ అంశాల పై ధార్మిక ప్రసంగాలు.

ప్రవృత్తి: సత్యాన్వేషణ.